ఐఎన్‌సెట్ ద్వారా 910 సివిల్ కొలువుల భర్తీ

భారత నౌకాదళం 910 ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హతలతో వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష ఆధారంగా నియామకాలుంటాయి. ఎంపికైనవారు ఆకర్షణీయ వేతనాలు అందుకోవచ్చు. ఇవి సివిల్ పోస్టులు. మహిళలు, దివ్యాంగులూ పోటీ పడవచ్చు. బ్యాంకు, ఎస్ఎస్‌సీ, రైల్వే ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న వారు పరీక్షను సులువుగానే ఎదుర్కోవచ్చు.

నౌకాదళంలో మీరూ చేరతారా?

ఇండియన్ నేవీ సివిలియన్ ఎంట్రన్స్ టెస్టు (ఐఎన్‌సెట్)తో ఈ పోస్టులు భర్తీ చేస్తారు. గ్రూప్ బీ, గ్రూప్ సీ విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి. వీటికి ఎంపికైనవారు చార్జ్‌మెన్, సీనియర్ డ్రాఫ్ట్స్‌మెన్, ట్రేడ్స్‌మెన్ మేట్ హోదాతో విధులు నిర్వర్తిస్తారు. ఇవన్నీ సాంకేతిక సేవలకు చెందిన ఉద్యోగాలే. వీరికి ఎలాంటి దేహదార్ఢ్య పరీక్షలూ ఉండవు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి సాధారణ వైద్య పరీక్షలతో ఉద్యోగంలోకి తీసుకుంటారు. దేశంలో ఉన్న నేవీ కేంద్రాల్లో వీరు విధులు నిర్వర్తిస్తారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

పోస్టులు, ఖాళీలు

గ్రూప్ బీలో..

● **చార్జ్‌మెన్ వర్క్‌షాప్**
ఖాళీలు: 22
అర్హత: బీఎస్సీ మ్యాథ్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ వీటిలో ఏదైనా సబ్జెక్టు చదివుండాలి లేదా కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా

● **చార్జ్‌మెన్ ఫ్యాక్టరీ**
ఖాళీలు: 20
అర్హత: బీఎస్సీ మ్యాథ్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ వీటిలో ఏదైనా సబ్జెక్టు చదివుండాలి లేదా ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా

● **సీనియర్ డ్రాఫ్ట్స్‌మెన్**
ఖాళీలు: ఎలక్ట్రికల్ 142, మెకానికల్ 26, కన్‌స్ట్రక్షన్ 29, కార్టోగ్రాఫిక్ 11, ఆర్మమెంట్ 50
అర్హత: పదో తరగతి ఉత్తీర్ణత అనంతరం రెండేళ్ల డిప్లొమా లేదా డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్‌లో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి. దరఖాస్తు చేసుకున్న విభాగం ప్రకారం ఎలక్ట్రికల్/ మెకానికల్/ నేవల్ ఆర్కిటెక్చర్/ కార్టోగ్రఫీ వీటిలో ఎందులోనైనా మూడేళ్ల డ్రాయింగ్/ డిజైన్ అనుభవం తప్పనిసరి.

గ్రూప్ సీలో..

● **ట్రేడ్స్‌మెన్ మేట్**
ఖాళీలు: 610. ఈస్టర్న్ నేవల్ కమాండ్ 9, వెస్ట్రన్ నేవల్ కమాండ్ 565, సదరన్ నేవల్ కమాండ్ 36
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు నిర్దేశిత ట్రేడుల్లో ఐటీఐ సర్టిఫికెట్ అవసరం. నోటిఫికేషన్‌లో పేర్కొన్న 64 ఐటీఐ ట్రేడుల్లో ఏదైనా పూర్తి చేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రశ్నల స్థాయిలో తేడా

గ్రూప్ బీ, గ్రూప్ సీ రెండు పోస్టులకూ విడిగా పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష విధానం, సిలబస్ ఒకటే. అయితే ప్రశ్నల స్థాయిలో తేడా ఉంటుంది. గ్రూప్ సీ ప్రశ్నపత్రం పదో తరగతి స్థాయిలో, గ్రూప్ బీ డిగ్రీ స్థాయిలో వస్తుంది.

పరీక్షను వంద మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ప్రశ్నలు. ఇందులో జనరల్ ఇంటెలిజెన్స్ 25, జనరల్ అవేర్‌నెస్ 25, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. వ్యవధి 90 నిమిషాలు. పరీక్షలో విజయవంత మైతే, వైద్య పరీక్షలు నిర్వహించి, ఉద్యోగంలోకి తీసుకుంటారు.

ప్రశ్నలు ఏ అంశాల్లో?

జనరల్ ఇంటెలిజెన్స్: మ్యాథ్స్ ఆపరేషన్స్, సిరీస్, అడ్‌మెన్ అవుట్, లాజికల్ వెన్ డయాగ్రమ్‌లు, ఎనాలజీ, వర్డ్ బేస్డ్ ప్రాబ్లమ్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్, డ్రాయింగ్ ఇన్ఫరెన్స్, కోడింగ్ డీకోడింగ్, నాన్ వెర్బల్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు వస్తాయి. పోలికలు, తేడాలు, పరిశీలనలు, సంబంధాలు.. మొదలైన విభాగాలను బాగా అధ్యయనం చేయాలి. గణితంలోని ప్రాథమికాంశాలపై పట్టు సాధించడం ద్వారా వీటికి సమాధానాలు గుర్తించవచ్చు. తర్కంతో ముడిపడే తేలిక ప్రశ్నలే అడుగుతారు.

జనరల్ అవేర్‌నెస్: ఈ విభాగంలోని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడానికి ప్రత్యేక ప్రావీణ్యం అవసరం లేదు. సాధారణ పరిజ్ఞానంతోనే జవాబులు రాయవచ్చు. ఎక్కువ ప్రశ్నలు దైనందిన జీవితంతో ముడిపడే ఉంటాయి. పర్యావరణాంశాలకు ప్రాధాన్యం. రోజువారీ సంఘటనలే (వర్తమాన వ్యవహారాలు) ప్రశ్నలుగా వస్తాయి. వీటితోపాటు భారత్- పొరుగు దేశాలు, చరిత్ర, సంస్కృతి, భూగోళం, ఆర్థిక వ్యవహారాలు, భారత రాజ్యాంగం, సైన్స్ పరిశోధనలు.. నుంచి ప్రశ్నలు వస్తాయి. హైస్కూల్ సోషల్, సైన్స్ పాఠ్యపుస్తకాలు బాగా చదువుకుంటే సరిపోతుంది. వర్తమాన వ్యవహారాల ప్రశ్నలు ఎదుర్కోవడానికి జనవరి 2023 నుంచి ముఖ్యాంశాలపై దృష్టి సారించాలి.

● **క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్:** నంబర్ సిస్టమ్స్, టైమ్ అండ్ వర్క్, రేషియో అండ్ ప్రపోర్షన్, సరాసరి, లాభనష్టాలు, రాయితీ, శాతాలు, కాలం-దూరం, వడ్డీలు, స్టాటిస్టికల్ చార్టులు, చలన జ్యామితి, త్రికోణమితిల్లో ప్రశ్నలు ఉంటాయి. అంకెలతో ముడిపడే ప్రశ్నలే ఎక్కువగా అడుగుతారు. వీటిలో దాదాపు అన్ని అంశాలూ హైస్కూల్ మ్యాథ్స్ పుస్తకాల్లోనివే. వాటిని బాగా చదువుకుని వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే సరిపోతుంది.

● **ఇంగ్లిష్:** అభ్యర్థి ప్రాథమిక ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరిశీలించేలా ప్రశ్నలు వస్తాయి. ఖాళీలు పూరించడం, వాక్యాల్లో తప్పును గుర్తించడం, సమానార్థకాలు, వ్యతిరేక పదాలు, తప్పుగా ఉన్న పదాన్ని గుర్తించడం, జాతీయాలు, సామెతలు, ప్రత్యక్ష, పరోక్ష వాక్యాలుగా మార్చడం, వాక్యంలో పదాలను క్రమ పద్ధతిలో అమర్చడం, కాంప్రహెన్షన్.. తదితర విభాగాల నుంచే వీటిని అడుగుతారు హైస్కూల్ స్థాయి ఆంగ్ల పాఠ్యపుస్తకాల్లోని వ్యాకరణాంశాలు బాగా చదువుకుంటే ఎక్కువ మార్కులు సాధించడం కష్టమేమీ కాదు.

విధులు, వేతనం

గ్రూప్ బీ పోస్టులకు ఎంపికైనవారు లెవెల్-6 వేతనం అందుకోవచ్చు. రూ.35,400 మూలవేతనం ఉంటుంది. దీనికి అలవెన్సులు అదనం. అన్నీ కలిపి సుమారు రూ.55,000 మొదటి నెల నుంచే అందుకోవచ్చు. వీరు ఇంజినీర్లు, అధికారులకు సహాయకులుగా ఉంటారు. సాంకేతిక సేవల్లో భాగమవుతారు. గ్రూప్ సీలో.. ట్రేడ్స్‌మెన్ మేట్ ఉద్యోగంలో చేరినవారికి రూ.18,000 మూలవేతనం లభిస్తుంది. డీఏ, హెచ్ఆర్ఏ.. అన్నీ కలిపి రూ.30 వేల వరకు ప్రారంభ వేతనం పొందవచ్చు. వీరు ప్రధానంగా సబ్‌మెరైన్లు, షిప్పుల ఉత్పత్తి/నిర్వహణ విధుల్లో పాల్గొంటారు. వీటికి సంబంధించిన వివరాలు నమోదు, ఫైళ్లను తీసుకెళ్లడం, కార్యాలయం, ఫర్నిచర్, పార్కులు మొదలైనవి శుభ్రపరచడం..తదితరాలు వీరి బాధ్యతల్లో భాగం. అలాగే కార్యాలయాల్లో చేయాల్సిన నాన్ క్లరికల్ సహాయక కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారు.

వయసు: చార్జ్‌మెన్, ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టులకు డిసెంబరు 31, 2023 నాటికి 18-25 ఏళ్లలోపు ఉండాలి. సీనియర్ డ్రాఫ్ట్స్‌మెన్ ఖాళీలకు 27 ఏళ్ల వరకు అవకాశం. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తులు: డిసెంబరు 31 వరకు స్వీకరిస్తారు. **ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ.295. **పరీక్ష తేదీ:** తర్వాత ప్రకటిస్తారు. ఈ సమాచారం ఈమెయిల్, మొబైల్‌కు అందుతుంది.

వెబ్‌సైట్: https://joinindiannavy.gov.in/

ఇదీ సన్నద్ధత

■ సిలబస్ వివరాలు శ్రద్ధగా గమనించాలి. అంశాలవారీగా వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.
■ గతంలో నిర్వహించిన ఐఎన్‌సెట్ ప్రశ్నపత్రాలను పరిశీలించాలి. వీటిద్వారా ప్రశ్నల స్థాయి తెలుస్తుంది. సాధనను అందుకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.
■ పరీక్షలో 90 నిమిషాల వ్యవధిలో వంద ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. అంటే ప్రతి ప్రశ్నకు 54 సెకన్ల సమయమే ఉంటుంది. అందువల్ల అభ్యర్థులు తక్కువ వ్యవధిలో వీలైనన్ని సరైన సమాధానాలు గుర్తిస్తేనే విజయం సాధించగలరు.
■ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ ఇంటెలిజెన్స్ విభాగాల ప్రశ్నలకు జవాబులు గుర్తించడానికి ఎక్కువ సమయం కావాలి. పరీక్షకు ముందు వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో మాదిరి ప్రశ్నలు సాధన చేయడం, సూత్రాలు ఉపయోగించే విధానం, షార్ట్‌కట్ మెథడ్స్‌పై పట్టు సాధిస్తే తక్కువ వ్యవధిలో జవాబు గుర్తించగలుగుతారు.
■ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్.. అగ్నివీర్ పరీక్షల ప్రశ్నపత్రాలూ అధ్యయనంలో ఉపయోగమే.
■ గ్రూప్ సీలోని ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టులకు ప్రశ్నలన్నీ సగటు అభ్యర్థి జవాబు గుర్తించ గలిగే సాధారణ స్థాయిలోనే ఉంటాయి. వీటికోసం 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లిష్ పుస్తకాలు బాగా చదువుకుంటే అధిక మార్కులు సాధించవచ్చు. ఇప్పటికే బ్యాంకు క్లరికల్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ.. ఇంటర్మీడియట్ అర్హతతో నిర్వహించే పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు గ్రూప్ సీ పరీక్షను సులువుగానే ఎదుర్కోగలరు.
■ ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ.. డిగ్రీ అర్హతతో నిర్వహించే పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు గ్రూప్ బీ ప్రశ్నలకు సులువుగానే జవాబులు గుర్తించగలరు.
■ గ్రూప్ బీ, గ్రూప్ సీ రెండు పోస్టులకూ ఐబీపీఎస్, ఎస్ఎస్‌సీ, రైల్వే పాత ప్రశ్నపత్రాలు అధ్యయనంలో బాగా ఉపయోగపడతాయి.
■ పరీక్షకు ముందు కనీసం ఐదారు మాక్ టెస్టులు రాయాలి. వాటి ఫలితాలు సమీక్షించుకోవాలి.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

మహిళా శిశు సంక్షేమ శాఖలో..

హైదరాబాద్‌లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ- కాంట్రాక్ట్ ప్రాతిపదికన హైదరాబాద్ జిల్లాలో 31 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: మేనేజర్, సోషల్ వర్కర్, జీఎన్ఎం, ఏఎన్ఎం, ప్రీ-స్కూల్ టీచర్, పీడియాట్రిషియన్, చౌకీదార్, ఆయా, డేటా ఎంట్రీ ఆపరేటర్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్, కేస్ వర్కర్. **అర్హత:** పోస్టును అనుసరించి ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ, 4వ అంతస్తు, స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్, కలెక్టరేట్, లక్డీకాపూల్, హైదరాబాద్' చిరునామాకు పంపించాలి. **దరఖాస్తుకు చివరి తేదీ:** 29-12-2023.
వెబ్‌సైట్: https://hyderabad.telangana.gov.in/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫార్మసిస్ట్‌లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 13 ఒప్పంద పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
● మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేదం): 01 ● ఫార్మసిస్ట్ (ఆయుర్వేదం): 05 ● ఫార్మసిస్ట్ (యునాని): 03 ● ఫార్మసిస్ట్ (హోమియోపతి): 03 ● ఫార్మసిస్ట్ (నేచురోపతి): 01
అర్హత: ఫార్మసిస్ట్‌కు ఇంటర్ (ఎంపీసీ/ బైపీసీ), మెడికల్ ఆఫీసర్‌కు బీఏఎంఎస్. **వయసు:** 18-42 సంవత్సరాల మధ్య ఉండాలి.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను పాల్వంచలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో అందజేయాలి. **దరఖాస్తుకు చివరి తేదీ:** 19-12-2023. **వెబ్‌సైట్:** https://kothagudem.telangana.gov.in/

పీజీసీఐఎల్‌లో ఫీల్డ్ సూపర్‌వైజర్‌లు

న్యూదిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన 159 పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
● ఫీల్డ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్): 57 ● ఫీల్డ్ ఇంజినీర్ (సివిల్): 22 ● ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్): 57 ● ఫీల్డ్ సూపర్‌వైజర్ (సివిల్): 22 ● కంపెనీ సెక్రటరీ: 01 **అర్హత:** సంబంధిత ఇంజినీరింగ్ విభాగంలో డిప్లొమా, బీఎస్సీ, బీఈ, బీటెక్‌తోపాటు క్షేత్రస్థాయి పని అనుభవం. **వయసు:** 18-12-2023 నాటికి 29 సంవత్సరాలు మించకూడదు. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష తదితరాల ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 18.12.2023. **వెబ్‌సైట్:** https://www.powergrid.in/

మత్స్యశాఖలో సాగర మిత్ర పోస్టులు

ఒంగోలులోని మత్స్యశాఖ ఒప్పంద ప్రాతిపదికన ప్రకాశం జిల్లాలో 12 సాగర మిత్ర పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హతలు: డిగ్రీ (ఫిషరీస్ సైన్స్/ మెరైన్ బయాలజీ/ జువాలజీ). **వయసు:** 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'కమిషనర్ ఆఫ్ ఫిషరీస్, ఒంగోలు, ప్రకాశం జిల్లా' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 31-12-2023.
వెబ్‌సైట్: https://prakasam.ap.gov.in/

నగల డిజైనింగ్ కోర్సు ఎక్కడ?

బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. తర్వాత నగల (జ్యూలరీ) డిజైనింగ్ కోర్సు చేయాలనుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎక్కడ అందుబాటులో ఉంది? - సిరిచందన



■ సాధారణంగా ఆభరణాల డిజైనింగ్ కోర్సులో జ్యూలరీ కాంపోనెంట్స్, టూల్స్, బ్రేస్‌లెట్స్ డిజైన్, నెక్లెస్ డిజైన్, బీడింగ్ టెక్నిక్స్, స్టిచెస్, పర్ల్స్ గురించి విపులంగా తెలుసుకొంటారు. యుడెమిలో నగల తయారీలో ఆన్‌లైన్ కోర్సు అందుబాటులో ఉంది. ముందుగా ఆ కోర్సు చేసి జ్యూలరీ డిజైన్‌లో ప్రాథమిక అంశాలు తెలుసుకోండి. అందుబాటులో ఉన్న కోర్సుల్లో బేసిక్ జ్యూలరీ డిజైనింగ్, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైనింగ్ ఫర్ జెమ్స్ అండ్ జ్యూలరీ, అడ్వాన్స్ జ్యూలరీ డిజైనింగ్, కలర్డ్ జెమ్ స్టోన్ ఐడెంటిఫికేషన్, డైమండ్ ఐడెంటిఫికేషన్ అండ్ గ్రేడింగ్, జెమ్స్ అండ్ జ్యూలరీ మార్కెటింగ్, కాస్ట్యూమ్ జ్యూలరీ మేకింగ్ లాంటివి ప్రాచుర్యం పొందాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో వివిధ ప్రైవేటు సంస్థలు నగల డిజైనింగ్ కోర్సులు అందిస్తున్నాయి. వాటిలో విశ్వసనీయత ఉన్న సంస్థను ఎంచుకొని మీకు నచ్చిన కోర్సులో చేరండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

అణుశక్తి శాఖలో అవకాశాలు

ముంబయిలోని అణుశక్తి శాఖ, డైరెక్టరేట్ ఆఫ్ పర్చేస్ అండ్ స్టోర్స్ 62 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

నియామకం జరగబోయేవాటిలో జూనియర్ పర్చేజ్ ఆఫీసర్ పోస్టులు 17, జూనియర్ స్టోర్‌కీపర్ పోస్టులు 45 ఉన్నాయి. మొత్తంలో 62 ఖాళీల్లో.. ఎస్సీలకు 06, ఎస్టీలకు 06, ఓబీసీలకు 20, ఈడబ్ల్యూఎస్‌లకు 05, అన్‌రిజర్వుడ్‌కు 25 కేటాయించారు.

అభ్యర్థులు మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిప్లొమా/ బీఎస్సీ/ బీకామ్ డిగ్రీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. 31.12.2023 నాటికి ఈ విద్యార్హతలు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేయాలి.

అభ్యర్థుల వయసు 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో.. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3, పీడబ్ల్యూబీడీలకు 10-15, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 13-18 ఏళ్ల మినహాయింపు ఉంటుంది.

ఎంపిక: అభ్యర్థుల ఎంపిక రెండు దశల్లో జరుగుతుంది. లెవెల్-1లో ఆబ్జెక్టివ్ టైప్ టెస్ట్, లెవెల్-2లో డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటాయి. లెవెల్-1 అర్హత పరీక్ష మాత్రమే. దీంట్లో అర్హత సాధించినవారిని లెవెల్-2కు ఎంపిక చేస్తారు.

లెవెల్-I

దీంట్లో రాత పరీక్ష ఓఎంఆర్ బేస్డ్ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. 5 పార్టుల్లో 200 ప్రశ్నలు 200 మార్కులు ఉంటాయి. వ్యవధి 2 గంటలు.
● పార్ట్-ఎ జనరల్ ఇంగ్లిష్ 50 ప్రశ్నలు.
● పార్ట్-బి (ఎ) జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ ఇన్ సైన్స్ (12వ తరగతి స్థాయిలోని ప్రాథమికాంశాలు)/
బి) బేసిక్ అకౌంటింగ్ ప్రిన్సిపల్ (12వ తరగతి స్థాయి) - 60 ప్రశ్నలు
● పార్ట్-సి క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (అరిథ్‌మెటిక్) - 50 ప్రశ్నలు
● పార్ట్-డి జనరల్ నాలెడ్జ్ - 20 ప్రశ్నలు
● కంప్యూటర్ నాలెడ్జ్ - 20 ప్రశ్నలు
● సెక్షన్-బిలోని (ఎ) లేదా (బి)లను దరఖాస్తు సమయంలోనే ఎంపిక చేసుకోవాలి.
● పార్ట్-ఎలోని ప్రశ్నలు ఇంగ్లిష్‌లో మాత్రమే ఉంటాయి. పార్ట్- బి, సి, డి, ఇల్లోని ప్రశ్నలు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటాయి.

లెవెల్-2: రాత పరీక్ష (డిస్క్రిప్టివ్ టైప్)

ఇది 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి 3 గంటలు. రెండు పార్టులు ఉంటాయి.
● పార్ట్-ఎ ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్, ప్రెసీ అండ్ ఇంగ్లిష్ గ్రామర్ - 50 మార్కులు. దీన్ని ఇంగ్లిష్‌లో మాత్రమే రాయాలి.
● పార్ట్-బి డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో ఎస్సే, నోటింగ్ అండ్ డ్రాఫ్టింగ్ - 50 మార్కులు. ఈ భాగాన్ని పూర్తిగా ఇంగ్లిష్‌లోగానీ లేదా హిందీలోగానీ రాయాలి. రెండు భాషలూ ఉపయోగించకూడదు.
● లెవల్-1లో ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు.
● లెవెల్-1లో జనరల్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 40 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు 33 శాతం మార్కులు సాధించాలి.
● లెవెల్-2లో జనరల్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.
● రెండు పరీక్షలను ఒకేరోజున నిర్వహిస్తారు. లెవెల్-2లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల తుది జాబితా తయారుచేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.
● ఎంపికైన అభ్యర్థులకు 6 నెలల శిక్షణ ఉంటుంది. ఈ సమయంలో రూ.18,000 స్టైపెండ్ + స్టైపెండ్ పైన 25 శాతం అకామడేషన్, బుక్ అలవెన్స్‌గా ఒకేసారి రూ.3000 చెల్లిస్తారు.
● శిక్షణను విజయవంతంగా పూర్తిచేసినవారిని ఉద్యోగంలో నియమించి.. లెవెల్-4 కింద నెలకు రూ.25,500 వేతనం చెల్లిస్తారు. దీంతోపాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇతర ప్రోత్సాహకాలూ ఉంటాయి.

తయారవ్వాలంటే..

వివిధ పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా.. జనరల్ ఇంగ్లిష్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (అరిథ్‌మెటిక్), జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్ నాలెడ్జ్.. మొదలైన అంశాలపై పట్టు సాధించవచ్చు.
◗ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే మాక్ టెస్ట్‌లను రాస్తూ సన్నద్ధతను పరీక్షించుకోవచ్చు. బలహీనంగా ఉన్న అంశాలపై అదనపు సమయాన్ని కేటాయించాలి.
◗ నిర్ణీత సమయంలోనే సమాధానాలు రాయడాన్ని సాధన చేయాలి. దీంతో ఏ ప్రశ్ననూ వదలకుండా అన్నింటికీ సమాధానాలు రాయగలుగుతారు.
◗ నెగిటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి పూర్తిగా తెలిసిన ప్రశ్నలకే సమాధానాలు రాయాలి.
◗ లెవెల్-2లోని ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్, ప్రెసీ అండ్ ఇంగ్లిష్ గ్రామర్.. కోసం మార్కెట్లో అందుబాటులో ఉండే వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు ఉపయోగపడతాయి. విషయాన్ని అర్థం చేసుకుంటూ చదవడం.. పేరాలోని ముఖ్యాంశాన్ని గుర్తించడం నేర్చుకోవాలి. రోజూ ఇంగ్లిష్ వార్తాపత్రిక చదవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది.

దరఖాస్తుకు చివరి తేదీ: 31.12.2023
లెవెల్-1, 2 పరీక్షలు: జనవరి మూడో వారం, 2024
పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, ముంబయి, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ఇందౌర్, బెంగళూరు, చండీగఢ్, గువాహటి, నాగ్‌పుర్.
వెబ్‌సైట్: https://dpsdae.formflix.in

హెచ్ఐటీఎస్ ప్రవేశపరీక్షలు మే 3 నుంచి

చెన్నైలోని హిందూస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హెచ్ఐటీఎస్) 2024-25 విద్యాసంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు 2024 మే 3 నుంచి మే 10వ తేదీ వరకూ జరుగుతాయి. లిబరల్ ఆర్ట్స్, అప్లైడ్ సైన్సెస్, లా, మేనేజ్‌మెంట్, అలైడ్ హెల్త్ సైన్సెస్, నర్సింగ్, ఫార్మసీ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశపరీక్షలు రాయాల్సివుంటుందని ఉప కులపతి డాక్టర్ ఎస్.ఎన్. శ్రీధర తెలిపారు. ఎస్ఏఏసీ ఏ+, ఐఈటీ, ఎన్‌బీఏతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి తమ విద్యాసంస్థకు గుర్తింపు లభించిందని చెప్పారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలయింది. దరఖాస్తులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2024 ఏప్రిల్ 29తో ముగుస్తుంది. బీటెక్, బీఆర్క్, బీడిజ్ ప్రోగ్రాముల్లో ప్రవేశానికి రాసే హెచ్ఐటీఎస్ఈఈఈలో, నాన్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల్లో చేరటానికి రాసే హెచ్ఐటీస్ సీఏటీలో జాతీయస్థాయి ర్యాంకులు సాధించినవారికి ట్యూషన్ ఫీజులో వంద శాతం రాయితీ లభిస్తుంది.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్ ఫైనాన్స్

సంస్థ: వన్స్ ఓన్ ఫైనాన్సర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 28
అర్హతలు: అకౌంటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, స్టాక్ ట్రేడింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b5ac0c

గ్రాఫిక్ అండ్ యూఐ డిజైన్

సంస్థ: మార్కెట్‌ఇంక్ **స్టైపెండ్:** నెలకు రూ.8,000-25,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 29 **అర్హతలు:** అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, ప్రీమియర్ ప్రో, ఫిగ్మా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు ☛ internshala.com/i/ebb980

డాట్ నెట్ డెవలప్‌మెంట్

సంస్థ: హైబ్రోల్యాబ్స్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.25,000
**దరఖాస్తు